# బంధం

సి.హెచ్. విశ్వేశ్వరరావు

అతని కళ్ళు నవ్వాయంటే అతనికెదురుగా సుజాత ఉందని అర్థం. "మాష్టారున్నారా?" ప్రహారీ లోపలికి అడుగు పెడుతూ అన్నాడు శరత్.

"ఉన్నారు....రా లోపలికి" ఆమె లోనికి నడిచింది. ఆమె వెనుకే శరత్ ఆమెను అను సరించాడు. ఆమెను చూస్తేనే అతనికి మతి పోతోందిపుడు. చిన్నప్పుడు ఆడిన దాగుడు మూతలు, తొక్కుడు బిళ్ళలు ఇప్పుడు అతనికి గుర్తు లేవు. దానిస్థానే వయసు పొంగులో ఆమె మిస మిసలు శరత్ హృదయాకాశంలో తారకలు. వదులుగా అల్లిన జడలో మల్లెల దండలు. సంపెంగ నాసికకు అటునిటు కావల్గా దారుల్లావున్న విశాలనేత్రాలు. వాటికి సరి హద్దుగా కాటుక దిద్దిన రెప్పలు. చంద్రబింబం లాంటి అధరాలు అతని మనస్సుని ఊయల లూగిస్తున్నాయి.

"కూర్చో" అని మరో కుర్చీలో ఆమె కూర్చుంటూ అందామె.

"ఏమిటలా చూస్తున్నావు" మళ్ళా ఆమె అంది.

"అబ్బే ఏంలేదు" మాటలకోసం తడుము కున్నాడతను.

"ఏం లేకపోవడమేమిటి? ఏదోవుంది" అని ఆమె నవ్వింది—ఆమె జడలో మల్లెలు కూడా నవ్వాయి.

"నీతో ఏవేవో మాట్లాడాలనిపిస్తోంది.... ఆలా ఇద్దరం కలసి విహరించాలని నా స్వాప్నిక జగత్తులోని ఊహలన్నీ నిజాలు చేసుకోవాలని అనిపిస్తోంది".

ఆమె నవ్వింది. ఆ నవ్వులో అదే హొయలు అవే తరంగ ధ్వనులు. ఆ నవ్వు విన్నప్పుడు, ఆ నవ్విన పెదవులు చూసినపుడు చిన్నగా అయిన కళ్ల చూసినప్పుడు అతనికలా అనిపిస్తుంది.

"నీ మాటలన్నీ కవి మాట్లాడినట్టుగా ఉన్నాయి"

"ఏవోయ్ ఎప్పుడు వచ్చావు? ఒక్క క్షణం కూర్చో వచ్చేస్తా" అని విశ్వనాథం మాష్టారు లోనికెళ్ళారు.

అతనిగుండె క్షణం కొట్టుకోవడం మానేసి మళ్ళా మొదలయింది.

"ఏమిటలా అయిపోయావ్ నాన్నగారు రాగానే" అంది సుజాత. అతను మాట్లాడలేదు. మాష్టారు వచ్చి పాఠం మొదలెట్టాడు. ఆయన హైస్కూలులో టీచరు. ఆయన ఆస్తి బాబాపు ఏదో పేరాలుండుంది. రెండవ ఆస్తి సుజాత. అందుకే ఆ ఇంట్లో ఆమె మాట సామ్రాజ్ఞిలా చెలామణీ అవుతుంది.

* * *

తలుపుపై ఎవరో తట్టిన చప్పుడైతే తలుపు తీసింది సుజాత "లోపలికి రావచ్చు" అని శరత్ నవ్వాడు.

"వర్షం వస్తోంది; రా లోపలికి" అతను లోపలికి వచ్చింతర్వాత తలుపు వేసేసింది.

వాన మరీ పెద్దదయి వర్షంగా మారింది. "ఏమిటి కిటికి తలుపులుకూడా వేసేస్తున్నావు" ఆమెవైపు చూస్తూ అన్నాడు.

ఆమె నవ్వింది. "నిన్నేమీ కొరుక్కొని తినన్లే" అని ఆమె అతన్ని వెక్కిరించింది.

అతను ఇబ్బందిగా కదిలాడు.

అయినా ఈదురుగాలి, వర్షం అతనికేవో సంకేతాలు ఇస్తూన్నాయి. అతని ఎత్తయిన శరీరాకృతి వయసు వెల్లువలో మునిగి వున్న ఆమె మనస్సును కట్టివడేస్తోంది.

ఆమె దగ్గరగా వచ్చింది. అతని కళ్ళలోకి చిలిపిగా చూసింది. అతనిలోని ఊహాసుందరి ఎదురుగానుంచున్నట్లయింది. అతని రక్తం ఎన్నో ఏళ్ళ దాహం తీర్చుకోడానికి ఉరకలు వేస్తోంది. అతని నరాలలో రక్తం ప్రవహించింది. తీయని బాధతో ఆమె అతనికి ఇంకా దగ్గరికి వచ్చింది. అతని కళ్ళలోకి చూసింది. అతను నిగ్రహించుకోలేకపోయాడు. సెలయేటి లోని చురుకుతనం, గోదావరిలోని ఒక వడి ఒకేచోట సంగమిస్తున్నాయి. కొంతసేపు ఆ గదికి తమకు అసలు సంబంధమే లేనట్లు పిల్లయ్యారిద్దరూ.

ఆమె 'నా బ్రతుకు పాడైపోయిందని' కుమిలికుమిలి ఏడుస్తుందనుకున్నాడు శరత్. కాని ఆమె ముఖంలో ఆ ఛాయలు కనిపించ లేదు. లేచి ఆమె చీర సవరించుకుంది. అతని గుండెలపై తల పెట్టుకుని నవ్వింది.

"భయపడకు శరత్! ఇది మన జీవితాల్లో ఒక తీయని సాయం సమయంగా మిగిలిపో నియ్యి" అంటూ ఆమె అతని మూసివున్న కనురెప్పలను ముద్దుపెట్టుకుంది.

శరత్ పైకిలేచి కిటికీ తలుపు తీశాడు. వర్షం తగ్గింది. అక్కడక్కడ రోడ్డుమీద పోయే కార్ల చప్పుడు తప్పితే ఏ విధమైన అలజడి లేదు. ఆమె క్షణంక్రితం అతని కౌగిలిలో నలిగిపోయింది.

"నాకు నువ్వు కావాలి సుజీ....జీవితమంతా తోడుగా కావాలి" అని మత్తుగా అన్నాడు. ఆమే మాట్లాడలేదు. అతను ఆమెను వదలి

---

అనుకున్నప్రకారంగానే సుజాతకు త్రినాథ్‌తో పెళ్ళిఅయిపోయింది
తల్లిపోరు భరించలేక సంధ్యను పెళ్ళిచేసుకొని ఇద్దరు పిల్లలకు తండ్రి
కాగలిగాడు. ఇపుడతనికో ఉద్యోగం దొరికింది చాలీచాలనిజీతం అందు
లోనే అన్నీ అడబ్బే ప్రపంచం! మరోప్రపంచంతో సంబంధము లేదు!

---



బయటికి వచ్చాడు. ముందువచ్చిన భయం, సంకోచం ఇప్పుడతనికి లేవు. వాటి స్థానే ధైర్యం, ఆనందం చోటుచేసుకుంది.

* * *

"రావోయ్ శరత్‌బాబూ! నీ గురించి ఆలోచిస్తున్నాను. కూర్చో!" తనూ మరో కుర్చీలో కూర్చుంటూ అన్నారు విశ్వనాథం మాష్టారు. కానీ శరత్ మామూలుగానే కూర్చున్నా అతని మనసు మూలల్లోనించి, గుండెలలోనించి పొంగుకొని వస్తుంది వణుకు శరీరమంతా ప్రారంభమైంది.

"అమ్మాయికి పెళ్ళిచేసేద్దామనుకుంటున్నానోయ్!" తను మాట్లాడకుండానే ఆ ప్రసంగం వచ్చినందుకు కొంచెం సిగ్గుపడ్డాడు.

మళ్ళీ ఆయనే అన్నాడు. "కాకినాడనుంచి ఓ సంబంధం వచ్చింది" ఆ మాటలు వినగానే రెండు మేఘాలు రాసుకున్నప్పటి మెరుపు అతని మనఃఫలకాలను చీల్చివేసింది. అతను మాట్లాడలేదు.

"అబ్బాయి బుద్ధిమంతుడు. షిప్‌యార్డులో పనిచేస్తున్నాడు. ముప్పై ఎకరాల ఆస్తివుంది. బావుంటుందంటావా ?" సమాధానం కోసం ఆగారాయన.

అతనికి అదంతా అయోమయంగా వుంది. అతని కాలిక్రింద భూమి హేమపాతంలోకి జారిపోతున్నట్లుగా అనిపించింది.

"మాష్టారూ!" ఏమిటన్నట్లుగా అతనివేపు చూశారు. విశ్వనాధంగారు.

అంతలోనే టీ తీసుకొని వచ్చి చెరొకటి ఇచ్చింది సుజాత. "ఈ రోజే ఈ విషయం మీతో చెబుదామనుకుంటున్నాను. సుజాతను పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాను" అతని మాటలు వినగానే ఆయన కనుకొలకుల్లో ఇనుమును కరిగించినప్పటి ఎర్రదనం పేరుకుపోయింది. ముఖం వికారంగా మారింది.

"చూడు శరత్‌బాబూ! ఎవరి పరిధిలో వాళ్ళ ఆలోచనలుండాలని అందని స్వర్గాలకు నిచ్చెనలు వేయడం అవివేకం అని నేను చిన్నప్పట్నుంచి చెబుతున్నాను" కొంతసేపు ఆగి మళ్ళా ఆయన "చూడు బాబూ ప్రతి కన్నతండ్రికీ కొన్ని ఆశలుంటాయి. తన కూతురు దేనికీ కొరతలేకుండా ఉండాలనీ, ఆనందంగా జీవితం గడపాలనీ. నువ్వు బాగా ఆలోచనపరుడివి. ఆలోచించు. సమాధానం నీకే తెలుస్తుంది" ఆయన మాటలకు అతను మాట్లాడలేదు. లేచి విసవిసా బయటికి వెళ్ళిపోయాడు. వాళ్ళిద్దరి మధ్య నుంచి ఎప్పుడో లోపలికి వెళ్ళిపోయింది సుజాత.

* * *

ఇంటికి వెళ్ళాడన్న మాటేగాని అతని ఆలోచనలకు తీరం దొరక్కుండా పోయింది. "పిల్లా ఇంకా భోంచేయవా? రా? ఎన్నిసార్లు చెప్పాలి ఇంకా భోంచేయమని? అలా విసుక్కుంటావేంరా? నీకు ఏదివచ్చినా నా మీద నీ విసుగంతా" గొణుక్కుంటూ ఇంట్లోకి వెళ్ళిపోయింది అతని తల్లి అన్నపూర్ణమ్మ.

అతనికి చిన్నతనంలోనే తండ్రిపోయాడు అప్పటినుంచి తల్లిదగ్గర చాలా గారాబంగా పెరిగాడు. అతనికి వున్న రెండు ఎకరాల ఆస్తి వలన బి.ఏ. వరకు చదవగలిగాడు. మళ్ళాతల్లి వచ్చి పిలవగా భోజనం చేసి కుర్చీలో కూర్చొని అతని మెదడు ఆలోచన కోసం అన్వేషిస్తుంది. ఉన్నట్లుండి అతనికేదో ఆలోచన వచ్చింది. లేచి బట్టలు వేసుకున్నాడు. తలుపులు చేరవేసి రోడ్డు మీదకు వచ్చాడు. అతనికి వలెనే అతని ఆలోచనలు కూడా రోడ్ మీదకు వడిపోయాయి.

అడ్డమైన దార్లు త్రొక్కుతున్నాయి. చివరికి అతనేదో నిశ్చయానికి వచ్చినట్లుగా కళ్ళు, కనుబొమ్మలు పెద్దవయ్యాయి. అతని కాళ్ళు, అప్రయత్నంగానే మాష్టారింటివేపు నడిచాయి. ఇంట్లో మాష్టారు లేనట్లున్నారు. ఇల్లు నిశ్శబ్దంగా వుంది. తలుపు ముందుకు తోసి చూశాడు. ఫాను తిరుగుతోంది. తలస్నానం చేసినట్లుగా వుంది సుజాత, సోఫాలో కూర్చొని జుట్టు పాయలుగా విడదీసి తడియార బెట్టుకుంటోంది. క్షణం కళ్ళు ఆ వేపునుంచి కదల్చలేకపోయాడు శరత్. వెనుకగా వెళ్ళి ఆమెను కౌగలించుకొన్నాడు.

ఆమె హఠాత్పరిణామానికి ఉక్కిరి బిక్కిరయింది! "ఎవరూ? నువా? నాన్నగారు చూస్తే" అంది కొంచెంగా.

"నాన్నగారితో ఇద్దరం కలసి చెప్పేద్దాం" అని తేలిగ్గా నవ్వాడు.

"నాకిష్టం లేదు" గంభీరంగా అందామె.

"నా మాట విను సుజాతా. ముందిక్కణ్ణుంచి ఎక్కడికయినా వెళ్ళిపోదాము. అక్కడ రిజిష్టరు మారేజ్ చేసుకుందాం. తిరిగి వచ్చింతర్వాత ఎలాగూ కాదనరు" నవ్వుతూ ఎత్తుగా వున్న ఆమె భుజాలు రాస్తూ అన్నాడు.

"నాకిష్టం లేదు.... అలా అయితే సమాజం నీచంగా చూస్తుంది. అందుకే మనిద్దరం



### హోటల్ భోజనం

ఓ వారిపారశ్నుడు పనిమీద పక్కవూరు కెళ్ళాడు.

"బాబూ! నేను హోటల్ తిండి తినలేను. అది ఎంతమాత్రం బావుండదు. ఆ దబ్బు మీరుతీసుకుని బాబు మీ ఇంట్లో భోజనం పెట్టండి" అడిగాడు ఓ గృహస్థుని.

అందుకా గృహస్థు వప్పుకున్నాడు.

"మీరేం చేస్తూంటారు?" అడిగాడు భోజనమయాక వ్యాపారస్తుడ్ని.

"పక్కవూళ్ళో భోజనహోటల్ నడుపుతుంటాను" అనేసి వెళ్ళిపోయాడు వ్యాపారస్థుడు.

-ఈశ్వరి (హైదరాబాద్)

ఎప్పుడూ ఇలాగే వుండిపోదాం" అతని కళ్ళలోకి చూస్తూ అందామె.

"ఇంత నీచానికి దిగజారతావనుకోలేదు" అన్నాడు శరత్.

"అఫ్‌కోర్స్ నీ దృష్టిలో అది నీచమే కావచ్చు. నా దృష్టిలో ప్రేమా పెళ్ళి ఒకటి కావు. పెళ్ళంటే ఇద్దర్ని ఒకచోట కలిపి బ్రతకమనే ఈ సంఘం ఇచ్చిన నిర్వచనం.... అంతమాత్రాన వున్న సరదాలు చంపుకోకూడదని లేదు"

"ప్రేమ నీకు సరదాయా సరదా.... కాదూ వయసొచ్చిన కోరికలకు తెలివచ్చిన మనస్సు చెప్పేమాటలు అందుకే ఈ పెళ్ళిచేసుకొని మనం సుఖపడలేము"

"ఎంత బరితెగించావు సుజాతా ..... ఛీఛీ నిన్ను చూస్తే ఇపుడు నిజంగా అసహ్యమేస్తోంది...." అతను ముఖం అటువేపు త్రిప్పుకున్నాడు.

"మరింకేం వెళ్ళు"

"నువ్వు మనిషివి కాదు....రాక్షసివి"

"మిష్టర్ శరత్ గెటౌట్....ఫస్ట్ యు లీవ్ ది రూమ్ అని అరిచిందామె"

అతను బయటికి వచ్చేశాడు.

* * *

ఈమధ్యకాలంలో ఐదేళ్ళు గడిచిపోయాయి. అనుకున్న ప్రకారంగానే సుజాతకు శ్రీనాథ్‌తో పెళ్ళిఅయిపోయింది. తల్లిపోరు భరించలేక

MOST HYGIENIC DELICIOUS
FOOD FOR • ALL AGES •
★ Micky®
• MUNCH AND ENJOY •
(CA-582)



### ఓ పద్ధతి

వంటచేసుకుంటున్న తల్లిదగ్గర కెళ్ళాడు ఆరేళ్ళ అరుణ్.

"పదిహేడు ఆర్లు ఎంతమ్మా ?" అడిగాడు.

చెప్పింది ఆవిడ.

"140 ని నాలుగుతో భాగిస్తే ఎంత వస్తుంది ?"

జవాబిచ్చింది ఆవిడ.

మరో ప్రశ్న అడిగాడు అరుణ్.

"నువ్వు లెక్కలు చెయ్యకుండా నన్నెందుకు అడుగుతున్నావ్ ?" అడిగిందావిడ.

"మరేమో లెక్కలపుస్తకంలో జవాబుల్ని ఏ పద్ధతిలోనైనా కనుక్కోవచ్చుని వుంది" అన్నాడు అరుణ్.

—ఈశ్వరి (హైదరాబాద్)

---

సంధ్యను పెళ్ళిచేసుకొని ఇద్దరుపిల్లలకు తండ్రి కాగలిగాడు. ఇపుడతనికో ఉద్యోగం దొరికింది. జాలీగా అని జీతం.... అందులోనే అన్నీ. అదన్నే అతనికి ప్రపంచం; మరో ప్రపంచంతో సంబంధము లేదు.

* * *

ఆరోజు మామూలుగానే షాపుకు వెళ్ళాడు శరత్. జగదాంబా థియేటర్ నుంచి వచ్చే జనంతో రద్దీగావుంది రోడ్డంతా. ఇంతలో రోడ్ మీద దుమ్ము రేగింది. షాపు ఎదురుగా పియట్ కారు ఆగివుంది. అందులోనుంచి ఓ వనిత వయ్యారంగా దిగింది. ఆధునికంగా వేసుకొన్న పిగ, దానికి ఒక ప్రత్యేకంగా తెల్లగులాబి, ఫారెన్ నైలాక్స్ శారీ......... అందమైన గులాబీ లాంటి అతనికళ్ళు జిగేల్మనేలా వున్నాయి ఆ కొండ కష్టి అందాలు. ఆమె ఇటు వేపు తిరిగి కొట్టు లోనికి వస్తోంది. అతని గుండె ఉయ్యాలలా కొట్టుకోవడం మానేసి మామూలుగా మొదలయింది. వెంటనే ఇద్దరు బిడ్డల్ని కని చిక్కి శల్యమైన తన శ్రీమతి గుర్తుకొచ్చింది.

ఆమె బైట వెలుగులోనించి వచ్చేసింది. ఆమె ఎవరో కాదు సుజాత. అతను లోపలికి వెళ్ళిపోయాడు. "రండి మేడమ్ మీరు మా షాపుకు రావడం ఇదే మొదటిసారి అనుకుంటాను" అని మేనేజర్ వినయంగా అన్నాడు.

---


మీరు ఎన్నాళ్ళుగానో ఎదురుచూస్తున్న

# ఈ నెల ఆణిముత్యాలు

సచిత్ర మాస పత్రిక

## జూలై 25వ తేదీ విడుదల

ప్రారంభ సంచికలో....

- ★ ఆగస్టునెల పోటీ బహుమతి కథలు, కవితలు
- ★ జోకుల పోటీ వివరాలు
- ★ శ్రీ మధురాంతకం రాజారాంగారి మొదటి కథ
- ★ నవలా పాఠకులకు సరిక్రొత్త ఆకర్షణ
- ★ ఈ నెల సినిమా, ఈ నెల సెంటర్ స్ప్రెడ్, ఈ నెల నెలత, కాలక్షేపం, పజిల్.... ఇంకా.... ఎన్నో ఆకర్షణలతో

1/8 డెమ్మీసైజు వెల రూపాయి

కాపీకై మీ ఏజెంట్‌కు ముందుగాచెప్పి ఉంచండి. ఏజెంటు లేనిచోట్ల మాకు వ్రాయండి.

ప్రతినెలా కథ కవితల పోటీ నిర్వహించి అత్యుత్తమ కథా కవితలను పాఠకులకు అందించే ఏకైక సచిత్ర మాసపత్రిక అక్టోబర్ నెల సంచికకోసం పోటీ నిర్వహిస్తోంది.

| | | కథలు | కవితలు |
|---|---|---|---|
| మొదటి బహుమతి | రు. | 150 | 20 |
| రెండవ బహుమతి | రు. | 100 | 15 |
| మూడవ బహుమతి | రు. | 75 | 10 |

నిబంధనలు :

1. కథ తెలుగు జీవితానికి సంబంధించినదై వుండాలి.
2. కథ ఆరు పేజీలకు మించరాదు.
3. మినీ కవితలకు ప్రాధాన్యత యివ్వబడును.
4. పోటీకి పంపిన రచనలు త్రిప్పి పంపబడవు.
5. కవరుపై 'అక్టోబరు నెల పోటీకి' అని రాయాలి.
6. ప్రతి కథతోపాటు పాస్‌పోర్టు సైజు ఫోటో, జీవిత విశేషాలు పంపాలి.
7. బహుమతుల విషయంలో సంపాదకునిదే తుది నిర్ణయం.
8. రచనలు 15—8—81 తేదీలోగా

ఎడిటర్,
ఈ నెల ఆణిముత్యాలు,
చిత్తూరు నార్త్,
చిత్తూరు : 517004 కు పంపాలి.
(సిఎ-594)

ఆమె చిన్నగా నవ్వింది. మరేమీ మాట్లాడలేదు

ఆమె కాంచీవరం చీరలు కావాలని అడిగింది. ఆతను శరత్‌ను పిలిచాడు. ఎందుకంటే అలాంటివాళ్ళకి ఎలానచ్చచెప్పాలో అతనికి బాగా తెలుసు. వచ్చిన వెంటనే ఆమె అతని వేపుచూసింది. కాని అతనెక్కడా తనను గుర్తించినట్లు కనిపించలేదు. ఆమె చివరకేవో మూడుశారీస్ సెలక్ట్‌చేసి పేక్ చేయమంది బోయ్ పేకెట్టు తీసుకెళ్ళి కార్లోపెట్టాడు. ఆమె వాడికి రెండురూపాయలుఇచ్చి ఏదోఅడిగింది. శరత్ ఇది గమనిస్తూనేవున్నాడు. కొట్టు రద్దీ ఎక్కువకావడంతో ఆమెవేపు ఎక్కువగా చూడడానికి అవకాశంలేకపోయింది.

రాత్రి తొమ్మిదిన్నర దాటింది. కొట్టుకట్టేసేటప్పటికి మెల్లగా తన ఆలోచనలతో ఇంటిదారిపట్టాడు. ఓ లారీ తనను దూసుకుపోయింది. క్షణకాలం తను చచ్చిపోయాననుకున్నాడు. మళ్ళా బ్రతికున్నందుకు విచారించాడు. ఆ వెనుకే ఫియట్ కారువచ్చిప్రక్కన ఆగింది. అతన్ని మాట్లాడనివ్వకుండానే అతన్ని ఫియట్‌లో ఎక్కేలాచేసింది సుజాత రూపలావణ్యం. ఆమె ఇల్లుచేరేంతవరకూ ఆతనితో మాట్లాడలేదు.

అతను ఆమెవైపే చూస్తూ వుండిపోయాడు.

డోర్ తెరచి "రా శరత్" అంధామె.

మౌనంగా అనుసరించాడు, బయట ఉక్కపోస్తున్నా లోపల చల్లగావుంది.

"కూర్చో విన్ను గుర్తుపట్టలేననుకున్నావ్ కదూ?" ఆమె నవ్వింది.

అతను మాట్లాడలేదు.

ఆమె శ్రీవారు ఉద్యోగంమానేసి కాంట్రాక్టు వ్యాపారంచేస్తున్నారని చెప్పింది. అతను వూకొడుతూ కూర్చున్నాడు, అతని కెదురుగానే ఆమె చీర మార్చుకుంది.

"మీవారు లేరా?" ఎలాగో అడిగాడు.

"ఏం?" కొంటెగా అందామె, ఆమె కళ్ళలో ఆనాటి చిలిపితనమే అతనికితోచింది. కాని కళ్ళక్రింద కొద్దిగా నల్లటి చారలు ఏర్పడ్డాయి. ఆమె టీ తెచ్చియిచ్చింది.

"ఏమిటోయ్ అలావున్నావ్ ఎంతో హుషారుగా వుండేవాడివి"

"నువ్వు వదిలేసింతర్వాత మారిపోయాను" నిర్లిప్తంగా అన్నాడతను. అదేదో పెదజో[...] అయినట్లు ఆమె పెద్దగా నవ్వింది. ఆమె రా[...] కున్న సెంటువాసన గుప్పుమంటూ గదం[...] వ్యాపించింది. దానికితోడు ఆమె గ్రుచ్చుకో[...] డానికి పళ్లెంలోవుంచిన మల్లెలు ఇం[...] మత్తెక్కిస్తున్నాయి. ఆమె పైట ప్రక్క[...] జారిపోయింది. ఆమె దాన్ని ఏమిచేయలేదు ఆమె- అతన్ని కడలిలోనికిచేరే గోదావ[...] తరంగంలా పెనవేసుకొంది.

వెంటనే అతను ఆమెను మంచంమీదక[...] తోసేసాడు. "ఛీ ఛీ ...నువ్వంటే నాక[...] అసహ్యం, ఇప్పటివరకు నీ మీదున్న మం[...] అభిప్రాయంకూడా పోగొట్టుకున్నావు అ[...] మాట పూర్తికాకుండానే బయటికివచ్చేశాడు.

అతని మనసులో ఇప్పుడే ఆలోచనలులేవు. అతని కళ్ళతో ఆత్మమీదకు ఆనందానికి చక్కగా అతని శ్రీమతి పిల్లలు కదిలారు. మల్లెలుకొని పిల్లలకోసం మిఠాయి తీసుకొని ఇంటివేపు బయలుదేరాడు. ఇప్పుడు అతని ఆలోచనలన్నీ సవ్యంగా నడుస్తున్నాయి. అతని శ్రీమతి అతని కళ్ళలో ఊర్వశిలా కనిపిస్తోంది.


# శ్రీ వేంకటేశ్వరా వ్యవసాయ శిక్షణా కేంద్రము

**(Regd. by Govt. of A.P.)**

వైశ్యా బ్యాంకు ఎదురుగా, చిక్కడపల్లి, హైదరాబాద్-500020

**Training for Fieldman, Sub Assistant, Garden Supervisor Posts.**

పైన తెల్పిన ఉద్యోగములను రాష్ట్ర వ్యవసాయ శాఖలో Zilla Parishad, Panchayath Samithies, Sugar Factories లలో నెలకు Rs. 650/- జీతముపై Agriculture Technical Course complete చేసినవారు పొందగలరు.

7th Pass or 8th/SSC/Inter/Degree Pass or Fail అయినవారు ఈ Agriculture Techinical Course కి అర్హులు. ఆటివారు 5 నెలలు Postal/regular Training పొందవలెను. Training Period లో SC/ST వారికి, మరియు ఇతరులకు BC/EBC Stiphends ఇవ్వబడును. శిక్షణా కాలములో కావలసిన Books, Notes ఉచితంగా ఇవ్వబడును.

**ఇతర వివరములకు,** నిర్ణీత Application Form కొరకు Rs. 2/- M.O. ద్వారాకాని, స్వయంగా గాని చెల్లించి 10 days లోపుగా పొందగలరు.

**PRINCIPAL.**